నిరంతరం ప్రజల మధ్యే ఉంటా

● వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి
● 'ప్రజాపాలన'కు దరఖాస్తుల వెల్లువ

పెబ్బేరు, జనవరి 4 : ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని..నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం ఆయన కంచిరావుపల్లి, గుమ్మడం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, నాయకులు శ్రీనివాసగౌడ్, విజయవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో

గోపాల్‌పేట, జనవరి 4 : ఉమ్మడి మండలంలోని ఏదుల, తల్పునూర్, నాగపూర్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన సభలు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఏదులలో ప్రజాపాలన సభలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఏదులలో 1219, తల్పునూర్‌లో 884, నాగపూర్‌లో 787 దరఖాస్తుల వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, దేశ్యానాయక్, తాసీల్దార్ శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఎంపీడీవో హుస్సేనప్ప, సుజాత సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, సర్పంచులు నాగమణి, నరేందర్‌రెడ్డి, జ్యోతి ఎంపీటీసీలు నరేందర్, చిన్న కురుమత్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్ పంచాయతీ కార్యదర్శులు సౌజన్య, వెంకటేశ్, ఉమా పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, జనవరి 4: మండలంలోని సింగవరం1, 2, లింగనవాయిలో గురువారం అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. లింగనవాయిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి యాదగిరి, తాసీల్దార్ మంజుల, ఎంపీవో చంద్రకళ, ఆయా గ్రామాల సర్పంచులు రాంప్రసాద్, అనితా సాయిబాబా, బేగం, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలోని 10వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమంలో పట్టణవాసుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, కమిషనర్ నర్సయ్య, వార్డు కౌన్సిలర్ సుదర్శన్‌గౌడ్, అల్లాబకాశ్, పుర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజాపాలన

కొత్తకోట, జనవరి 4 : ప్రజల కోసమే ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు జెడ్పీసీఈవో రాంమహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని విలియంకొండ గ్రామంలో ప్రజాపాలన కేంద్రాన్ని గురువారం పరిశీలించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యుగేందర్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణయ్య, తాసీల్దార్ బాల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 4: అయిజ పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్, రాజాపురం, బైనపల్లిలో గురువారం ప్రజాపాలన నిర్వహించారు. సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ షాహెదా బేగం, ఎంపీడీవో సాయిప్రకాశ్, కమిషనర్ నిత్యానంద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఏదులలో దరఖాస్తులు స్వీకరిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

అజ్జకొల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, జనవరి 4 : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జెడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని, మౌలిక వసతుల రూపకల్పనకు డీఈవోతో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మమ్మ, ఎంపీటీసీ రాములు, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి

● జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల, జనవరి 4 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న బీఎం సంతోష్ అన్నారు. గురువారం బాధ్యతలు తీసుకున్న అనంతరం అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళతోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీల పథకాల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 24వ వార్డు బస్తీ దవాఖానలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గద్వాల మున్సిపల్ కమిషనర్ నర్సింహతో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఎదురవుతున్న సమస్యలు ప్రజలకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అవసరమైన ఫారాలు అందజేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. 24వ వార్డులో ఎంత జనాభా ఉంది, ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వార్డులో 600 కుటుంబాలకు 500 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ కలెక్టర్‌కు తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాసులు,ఆర్డీవో చంద్రకళ తదితరులు ఉన్నారు.

అధైరపడొద్దు.. ఆదుకుంటాం..

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

కేటీదొడ్డి, జనవరి 4 : ప్రతి కష్టంలో అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటానని, అధైర్యపడొద్దని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంపన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శివగంగపురం శివారులోని రెండు పూరిగుడిసెలు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల గురువారం గ్రామానికి వెళ్లి పరామర్శించి, బాధితులకు తన వంతుగా ఆర్థికసాయం అందించారు. అనంతరం తాసీల్దార్‌కు ఫోన్‌చేసి ఘటనా స్థలంలోని పరిస్థితులను వివరించి, ప్రభుత్వ పరంగా వారికి కావాల్సిన నష్టనివారణ చర్యలను పరిశీలించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు ఎలాంటి సహాయం కావాలన్న నేను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ప్రభుత్వపరంగా అన్ని సహాయాలు అందేలా చొరవ చూపుతానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్‌రావు, ప్రతాప్‌రెడ్డి, రాజేశ్, వెంకన్న గౌడ్, కృష్ణయ్య, నర్సింహులు, కృష్ణ, గోపి, జాని, లక్ష్మీరెడ్డి, గోకారి, జమ్మన్న పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న చౌహాన్

ఆలయంలో చౌహాన్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

అలంపూర్, జనవరి 4: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను జోగుళాంబ జోన్ డీఐజీగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎస్ఎల్ చౌహాన్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. వారివెంట గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు, అలంపూర్ ఎస్సై రమేశ్ తదితరులు ఉన్నారు.

జోగులాంబ రథం మరమ్మతుకు విరాళం

నగదు అందజేస్తున్న దాత కరుణసింహారెడ్డి

అలంపూర్, జనవరి 4: జోగుళాంబ అమ్మవారి రథం చక్రాల మరమ్మతు, కొత్త చక్రాల కోసం మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుమారులు లక్కిరెడ్డి కరుణసింహారెడ్డి, డాక్టర్ అమరసింహారెడ్డి లక్కిరెడ్డి కుటుంబ సభ్యుల తరపున రూ.50వేలు అందజేశారు. గురువారం ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణ య్యనాయుడు, వెంకటనర్సింహారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డికి నగదు అందజేశారు.

మాజీ ఎంపీ రావుల ఆర్థిక సాయం

పెబ్బేరు, జనవరి 4 : పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పదో తరగతి విద్యార్థి అశోక్‌కుమార్ మృతి చెందిన నేపథ్యంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి స్పందించి తన వంతుగా రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు. గురువారం మృతుడి తండ్రి కరుణాకర్‌కు ఈ డబ్బును కార్యకర్తల ద్వారా అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కూడా రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, మాజీ ఎంపీపీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు నిర్భయంగా ముందుకు రావాలి

● జోగులాంబ గద్వాల ఎస్పీ రితి రాజ్

గద్వాల అర్బన్, జనవరి 4 : జిల్లాలోని మహిళలు మౌనం వీడి నిర్భయంగా ముందుకు కదలి స్వేచ్ఛాయుత జీవితాన్ని గడపాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. మహిళలు వేధింపులకు గురవుతున్న విషయానికి సంబంధించి భరోసా బృందం సభ్యులతో గురువారం జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వేధింపులు, లైంగిక దాడులు, నిరాధరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసులక, భరోసా కేంద్రం దృష్టికి తీసుకొచ్చి ఒకే చోట మెడికల్, న్యాయ సలహా, వైద్యం, కౌన్సెలింగ్, సైకాలజిస్ట్ వంటి సదుపాయాలు పొంది వేధింపుల నుంచి విముక్తి పొందాలన్నారు. అలాగే లైంగిక వేధింపులకు గురయ్యే మహిళలు వెంటనే భరోసా కేంద్రం నెంబర్ 630392325 లేదా 100కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడి: కేసు నమోదు

వడ్డేపల్లి, జనవరి 4: మండలంలోని రామాపురం పంచాయతీ కార్యదర్శిపై దాడి చేయడంతో శాంతినగర్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. రామాపురంలో బుధవారం సాయంత్రం ప్రజాపాలన కార్యక్రమం పూర్తి చేసుకొని, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ప్రజలు అందజేసిన దరఖాస్తులను గ్రామ పంచాయతీ భవనంలో భద్రపర్చడానికి బైక్‌పై వెళ్తున్నాడు. అదేసమయంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్‌ను అడ్డగించి పంచాయతీ కార్యదర్శిని బూతులు తిట్టి, కులంపేరుతో దూషించి, కర్రతో కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్రామస్వరాజ్యంతోనే దేశాభివృద్ధి

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెద్దమందడి, జనవరి 4 : గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం మడలంలోని మనిగిల్ల గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా గ్రామ పంచాయతీ భవనం రూ.21లక్షల నిధులతో, రూ.24లక్షల నిధులతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఇచ్చి హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మిగతా నాలుగు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరితా తిరుపతి, ఎంపీపీ రఘుప్రసాద్, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచులు వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రాధాకృష్ణ, రమేశ్, యాదవ్, డీఆర్డీవో నరసింహులు, పంచాయతీ అధికారి సురేశ్, డిప్యూటి డీఎంహెడ్‌వో సాయినాథ్‌రెడ్డి, తాసీల్దార్ కిషన్, ఎంపీడీవో అష్టలుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెంటయ్యాదవ్, నాయకులు గట్టు, మన్నెం, గట్టు యాదవ్, శివయాదవ్ తదితరులు ఉన్నారు.

7న బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

వనపర్తి టౌన్, జనవరి 4: ఈ నెల 7న జిల్లాస్థాయి బాల బాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రాము, ఆర్గనైజింగ్ కార్యదర్శి కురుమయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలలో ఉదయం 8గంటలకు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్ల ఎంపికలు ఉంటాయని 20 ఏండ్ల లోపు క్రీడాకారులు ఎంపిక పోటీలకు హాజరుకావాలని సూచించారు. జనవరి 11 నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయని ఈ ఎంపికకు హాజరయ్యే బాలురు 70కేజీల బరువు, బాలికలు 65 కేజీల లోపు బరువు ఉండాలని, 2004, ఫిబ్రవరి 5న తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. వివరాలకు 8500156900 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

పారదర్శకంగా నిర్వహించాలి

● గద్వాల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 4: ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణలో అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని కొండేరు, జింకలపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో చంద్రకళ, ఎంపీడీవో రాఘవతో కలిసి పరిశీలించారు. కొండేరులో 1,165, జింకలపల్లిలో 991 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, తాసీల్దార్ నందిని, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌వలీ, కౌసల్య, అధికారులు సిబ్బంది ఉన్నారు.

గల్లంతైన వ్యక్తి మృత దేహం లభ్యం

గద్వాల రూరల్, జనవరి 4: మండలంలోని సంగాల చెరువులో గల్లంతైన వ్యక్తి మృత దేహం లభ్యమైందని గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు. ఆయన కథనం మేరకు సంగాల గ్రామానికి చెందిన కుర్వ చిన్న కృష్ణ(45) బుధవారం పశువులకు నీటిని తాపేందుకు గ్రామ సమీపంలో గల చెరువులోకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు అతడు నీటిలో పడి గల్లంతయ్యాడు. గమనించిన స్థానికులు పవర్‌బోటు సహాయంతో గురువారం గాలింపు చర్యలు చేపట్టగా మధ్యాహ్నం ఆచూకీ లభించింది. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి, కుటంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు,కూతురు ఉన్నారు. మృతుడి కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

కల్లు దుకాణం దగ్ధం

గద్వాల రూరల్, జనవరి 4 : కల్లు దుకాణం దగ్ధమైన ఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని మెల్ల చెరువు గ్రామానికి చెందిన రామచంద్రయ్య గౌడ్ లైసెన్స్‌తో కల్లు దుకాణం నిర్వహిస్తున్నాడు. గ్రామంలో అనుమతి లేకుండా మరో కల్లు దుకాణం కూడా ఉంది. అయితే అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు లైసెన్స్ కలిగిన కల్లు దుకాణాన్ని దహనం చేశారు. ఈ ఘటనలో గుడిసెతోపాటు అందులోని కల్లు సీసాలు కూడా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.

ముగిసిన ఉత్సవాలు

గద్వాలటౌన్, జనవరి 4 : జిల్లా కేంద్రంలోని భీంనగర్‌లో వెలిసిన రుక్మిణి, సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉత్సవాలను మూడు రోజులుగా వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో చివరిరోజు స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో రాజవంశీయులు, ఆలయ ధర్మకర్తలు సుహాసిని రెడ్డి, విక్రమసింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజలు చేశారు. ఉదయం పది గంటలకు పారువేట, తీర్థావళి, పూర్ణాహుతి, నాగవల్లి, దేవతా విసర్జనతో ఉత్సవాలను ముగించారు. అనంతరం స్వామి వారిని పల్లకీపై ఊరేగించి మహామంగళ హరతి, ప్రసాద వితరణ చేశారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెద్దమందడి, జనవరి 4 : నర్సరీల్లో మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకొని ప్రతి రోజూ నీరు పట్టి సంరక్షించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండలంలోని మనిగిల్లలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన క్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండ్లు, పూల మొక్కలు వివిధ రకాల మొక్కలను పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రతినర్సరీలో 5వేల నుంచి 10వేల మొక్కల వరకు పెరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరిత, ఎంపీడీసీ వరలక్ష్మి, డీఆర్డీవో నర్సింహులు, పంచాయతీ అధికారి సురేశ్, డీఎంహెచ్‌వో కిషన్, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్ ఉన్నారు.

మనిగిల్లలో నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల పంపిణీ

ఆత్మకూరు, జనవరి 4 : అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠ నేపథ్యంలో పట్టణంలోని ఇంటింటికీ రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, హిందూ వాహిణి ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని ఐదో వార్డు, 6వ వార్డుల్లో పర్యటించి వీధిలో భక్తిగీతాలను ఆలపిస్తూ అక్షింతలను ఊరేగిస్తూ పంపిణీ చేశారు. ఈనెల 22న నిర్వహించబోయే ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఆలయంలో భజనలు, ఇండ్లలో దీపాలు వెలిగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కిషన్ చంద్, విశ్రాంత ఉద్యోగులు, సత్యసాయిసేవా సమితి ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు

మల్దకల్, జనవరి 4 : అయోధ్య రాముడి అక్షింతలు మండలానికి వచ్చిన సందర్భంగా కలశాలకు ఊరేగింపుగా స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామాలయం నిర్మిస్తున్న సందర్భంగా ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విష్ణు సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా, శ్రీరామ జయమంత్ర పారాయణం, మహా మంగళహారతి , తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పట్వారీ ప్రహ్లాదరావు, భక్తులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ రూరల్, జనవరి 4: అయోధ్యలో ఈనెల 22న రామమందిరం ప్రారంభమవుతుండడంతో మండలంలోని అన్ని గ్రామాలకు రాములోరి అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని సంకాపురంలో గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించి జైశ్రీరాం నినాదంతో ఇంటింటికీ తిరిగి అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింగ రావు, గ్రామస్తులు శేఖర్, సూర్యనారాయణ, గోపాల్, తిమ్మప్ప, కృష్ణ, రామలింగం, బజారి, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

సూగూరులో ఊరేగింపు

పెబ్బేరు, జనవరి 4 : అయోధ్య రామాలయానికి సంబంధించిన అక్షింతలను గురువారం పెబ్బేరు మండలం సూగూరులో ఊరేగించారు. శ్రీరామస్మరణ చేస్తూ ప్రతి ఇంటికీ అక్షింతలను పంపిణీ చేసినట్లు శ్రీవారి సేవకుడు సితార వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ పెద్దలు ఆంజనేయుడు, మాధవుడు, నర్సింహ పాల్గొన్నారు.

సంకాపురంలో రాములోరి అక్షింతలను అందజేస్తున్న గ్రామస్తులు

కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో

వనపర్తి టౌన్, జనవరి 4 : జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలను గురువారం డీఐఈవో జాకీర్‌హుస్సేన్ తనిఖీ చేశారు. కళాశాలలోని మౌలిక వసతులపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో త్వరలో జరుగబోయే ప్రయోగ పరీక్షలు సజావుగా నిర్వహించాలని, ఈ నెలలో ఫ్రీఫైనల్ పరీక్షలు నిర్వహించి వాటి మూల్యాంఖనం చేసి మార్కులను విద్యార్థులకు అందజేయాలని అధ్యాపకులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య, బోధన సిబ్బంది ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధించాలి

గద్వాలటౌన్, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా తరగతిలో బోధన చేయాలని సీపీడీ సెల్ సభ్యులు రతంగపాణిరెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో గురువారం రీసోర్స్ పర్సన్లు, అసిస్టెంట్ సెక్రటరీల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ అధికారి ఎస్తేరురా ణి, డీసీఈబీ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, ఎంఎన్‌వోలు నరేశ్, పరమేశ్వర్‌రెడ్డి, రవీంద్రరాజు, ఎంఈవో సురేశ్, కొండారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రతంగపాణిరెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమ